# DR.BRR GOVERNMENT DEGREE COLLEGE, JADCHARLA

# MAHABUBNAGAR DIST,

### TELANGANA

## Student Study Project
## ON
## Telangana Movement from 1969 to 2014

| SL.No | Name of the student | Class | H.T.No |
|---|---|---|---|
| 1 | CHETAMONI ANJANEYULU | BA HEP T/M III Year | 19033006129523 |
| 2 | C YADAIAH | BA HEP T/M III Year | 19033006129524 |
| 3 | DEEPATHI SHIVA KUMAR | BA HEP T/M III Year | 19033006129527 |
| 4 | D SREEKANTH | BA HEP T/M III Year | 19033006129528 |
| 5 | G BHANU KUMAR | BA HEP T/M III Year | 19033006129530 |


**Supervisor**
**Ch. Kavitha**
**Asst. Prof of History**

DR.BRR GOVERNMENT DEGREE COLLEGE
JADCHARLA,

**MAHABUBNAGAR DIST,**

**TELANGANA**

## CERTIFICATE

This is to certify that the present work titled "**Telangana Movement from 1969 to 2014** is the bonafide work Of Chetamoni Anjaneyulu C Yadaiah Deepathi Shiva Kumar D Sreekanth G Bhanu Kumar under the supervision of CH . Kavitha Asst. Prof. of History Dr. BRR Government Degree College, Jadcherla.No part of this work has been submitted to any other University for the award of any Degree.

Date: 17/05/2022

**CH . Kavitha**
**Asst. Prof. of History**

**Principal**
**Dr. BRR Govt. Degree College**
**Jadcherla**

PRINCIPAL
Dr BRR Govt. Colle
Jadcherla-509 301

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the present projecttitled " A study of were originally carried out by of **Telangana Movement from 1969 to 2014** Of Chetamoni Anjaneyulu C Yadaiah Deepathi Shiva Kumar D Sreekanth G Bhanu Kumar under the supervision of **CH . Kavitha Asst. Prof. of History** Dr. BRR Government College Jadcharla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| SL.No | Name of the student | Class | H.T.No | |
|---|---|---|---|---|
| 1 | CHETAMONI ANJANEYULU | BA HEP T/M III Year | 19033006129523 | Anjaneyulu |
| 2 | C YADAIAH | BA HEP T/M III Year | 19033006129524 | Yadaiah |
| 3 | DEEPATHI SHIVA KUMAR | BA HEP T/M III Year | 19033006129527 | Shiva Kumar |
| 4 | D SREEKANTH | BA HEP T/M III Year | 19033006129528 | Sreekanth |
| 5 | G BHANU KUMAR | BA HEP T/M III Year | 19033006129530 | Bhanu Kumar |

CH . Kavitha
Asst. Prof. of History

Principal
Dr. BRR Govt. Degree College
Jadcharla

# Telangana Movement from 1969 to 2014

TSPSC గ్రూప్స్, పోలీస్ ,రెవెన్యూ , పంచాయతి సెక్రెటరీ వంటి అన్ని పరీక్షలలో అడిగే ప్రశ్నల సరళిని అనుసరించి అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా సమగ్రమైన సిలబస్ తో కూడిన సమాచారం ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

## (ఎ) ఉద్యో గుల పాత్ర

**విద్యుత్ ఉద్యోగులు:**

- కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలోని నాన్ ముల్కీ ఉద్యోగులను జనవరి 10 లోగా తొలగించాలని ఉద్యమించారు.
- ఉద్యమం ఉధృతరూపం దాల్చడంతో 1969 జనవరి 18, 19 రోజులలో కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

**అఖిలపక్ష ఒప్పందం:**

**ఈ ఒప్పందం ప్రకారం తీసుకోవలసిన చర్యలు:**

- ముల్కీ నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ ప్రాంతంలో నియమించిన ఉద్యోగులందరినీ వెంటనే తొలగించి వారి స్థానాలలో స్థానికులను నియమించాలి. ఈ విధంగా ఉద్యోగాలు కోల్పోయిన ఆంధ్రప్రాంతం వారికి వారి ప్రాంతంలో ఉద్యోగవకాశాలు కల్పించాలి.
- ఆంధ్ర ప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీసి ఆ నిధులను తెలంగాణ ప్రాంతపు అభివృద్ధి కొరకు ఉపయోగించాలి.
- రాజధానియైన హైదరాబాదు నగరంలో విద్యావసతులను విస్తరింపజేయాలి.

**జి.వో.36 :**

- ఈ అఖిలపక్ష నిర్ణయాన్ని అమలుపరచుటకు, రాష్ట్ర ప్రభుత్వం 1969 జనవరి 21 రోజున 36 నంబరు గల ఒక జీ.వో.ను జారీ చేసింది.

**ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్యాచరణ సమితి**

- 1969 మార్చి 11న TNGO ల నాయకుడు కె.ఆర్. అమోస్ ఉపాధ్యాయుల నాయకుడు బాలకృష్ణారెడ్డి *ఆధ్వర్యంలో – 'ఉద్యోగులు, ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి'* ఏర్పడింది.

***కె.ఆర్.ఆమోస్ డిస్మిస్ అంశం:***

- 1969 మేలో ప్రత్యేక తెలంగాణ జూన్ 1 లోగా ఏర్పడకపోతే రక్తపాతం తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఉద్యోగసంఘం నాయకుడు – కె.ఆర్. ఆమోస్.
- దీంతో ప్రభుత్వం ఉద్యోగ సంఘాల గుర్తింపును రద్దు చేసింది.
- అంతే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉద్యోగులను రెచ్చగొడుతున్నాడనే కారణంతో గవర్నర్ 'అమోస్'ను ఉద్యోగం నుండి 1969 మే 25న డిస్మిస్ చేశారు.

**నిరవధిక సమ్మె:**

- 1969 జూన్ 10 నుండి ఉద్యోగులు నిరవధిక సమ్మెను ప్రారంభించి, 1969 జూలై 16 (37 రోజులు)న విరమించారు.
- తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి తగిన సలహాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అలహాబాద్ మాజీ ప్రధాన న్యాయమూర్తి నసి ఉల్లాబేగ్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సంఘాన్ని ఏర్పాటు చేసింది.

## బి) 1969 ఉద్యమం – మేధావుల పాత్ర

**తెలంగాణ పరిరక్షణల కమిటి:**

- హైదరాబాద్ నగరంలోని మేధావులు 1969 జనవరి 13 న తెలంగాణ పరిరక్షణల కమిటీని స్థాపించారు.
- తెలంగాణ పరిరక్షణల కమిటీ ఛైర్మన్ – కాటం లక్ష్మీనారాయణ.

**తెలంగాణ విమోచనోద్యమ సమితి:**

- 1969 జనవరి 28న వరంగల్ లో 'తెలంగాణ విమోచనోద్యమ సమితి' సదస్సు కాళోజీ అధ్యక్షతన జరిగింది.
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించినది – 'కాళోజీ నారాయణరావు'
- 1969 జూన్లో హైదరాబాద్ లో కాళోజి నారాయణరావు అధ్యక్షతన 'తెలంగాణ రచయితల సదస్సు జరిగింది.

- 1969 మార్చి 25న హైద్రాబాద్ లో యువకులు, మేధావులు విద్యార్థులు కొనసాగిస్తున్న తెలంగాణా ఉద్యమానికి మద్దతుగా 'తెలంగాణ ప్రజాసమితి' ని స్థాపించారు (ఫిబ్రవరిలో ఏర్పాటైన తెలంగాణ ప్రజా కన్వెన్షన్ 1969 మార్చి 25న తెలంగాణ ప్రజా సమితిగా మార్పు చెందింది).
- దీని అధ్యక్షుడు – మదన్ మోహన్ (సిద్దిపేట లాయర్)
- మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజాసమితికి అధ్యక్షుడు అయిన తర్వాతి కాలంలో తెలంగాణ ప్రజాసమితి నుండి మదన్ మోహన్ సిద్దిపేట ఉపఎన్నికలలో పాల్గొని విజయం సాధించాడు.

- 1969 మే 20 న ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్లు, లెక్చరర్ల తెలంగాణా సదస్సు వై.యం.సి.ఏ. హాల్ లో ప్రొ॥ముంజులాలం అధ్యక్షతన జరిగింది. "
- ఈ సదస్సులో ప్రారంభోపన్యాసం చేసింది – రావాడ సత్యనారాయణ (ఉస్మానియా వైస్ ఛాన్సలర్)
- ఫిజిక్స్ ప్రొఫెసర్ గా ఉన్న రావాడ సత్యనారాయణను 1969 ఏప్రిల్ 25న డి.ఎస్.రెడ్డి స్థానంలో ఉస్మానియా వైస్ ఛాన్సలర్ గా నియమించారు.

ఈ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించిన ప్రొఫెసర్లు :

- ప్రొ॥ జయశంకర్ సారు
- బషీరొద్దిన్
- పెన్నా లక్ష్మీకాంతారావు
- శ్రీధరస్వామి
- తోట ఆనందరావు
- ఈ సదస్సులో సమర్పించిన పత్రాలన్నింటిని కలపి 'Telangana Movement and Investigative Focus' అనే పుస్తకంను ప్రచురించారు.
- ఈ సదస్సులో ప్రొ॥ జయశంకర్ సారు సమర్పించిన పత్రం పేరు- "డా॥ కె.ఎల్.రావు-నాగార్జునసాగర్"
- ఈ సదస్సు ముగింపు ఉత్సవంలో మర్రిచెన్నారెడ్డి ప్రసంగించారు.

## (సి) ఉద్యమం-విద్యార్థుల పాత్ర

**ఉద్యమంలోకి ఉస్మానియా విద్యార్థులు :**

- 1969 జనవరి 12న యూనివర్సిటిలోని అన్ని కాలేజీలు విద్యార్థి సంఘాల సర్వసభ్య సమావేశం వెంకట్రామారెడ్డి అధ్యక్షతన జరిగింది.

**సెఫ్ గార్డ్స్ విద్యార్థులు:** (ప్రత్యేక రక్షణల అమలుకోసం మాత్రమే)

- వెంకట్రామిరెడ్డి నాయకత్వంలోని గ్రూపు కేవలం తెలంగాణ రక్షణల అమలుకు మాత్రమే పరిమితం.
- ఈ విద్యార్థుల లక్ష్యం – రాష్ట్రంను సమైక్యంగా ఉంచుతూ తెలంగాణ రక్షణలను అమలు పరచాలి.
- అందుకే రక్షణల కోసం మాత్రమే పోరాడుతున్న విద్యార్థులను సేఫ్ గార్డ్స్ విద్యార్థులు అన్నారు.

## తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి:

- ఈ కార్యాచరణ సమితి యొక్క ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున్ ఎన్నికయ్యాడు.
- 'ప్రత్యేక తెలంగాణ సాధించడం మా లక్ష్యం' అని విద్యార్థులు మొదటిసారి ఈ సమితి ద్వారా ప్రకటించారు. *
- దీంతో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రెండు విద్యార్థి సంఘాల గ్రూపులు సేఫ్ గార్డ్స్ మరియు సెపరేటిస్టులుగా విడిపోయారు.

**సెపరేటిస్టు విద్యార్థులు:**

- వీరు 'తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి' గా ఏర్పడ్డారు.
- దీనికి ప్రధాన కార్యదర్శి – మల్లికార్జున్
- వీరు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉద్యమించారు.
- 1969 జనవరి 18 సెపరేటి స్టువర్గం విద్యార్థులు మల్లికార్జున్, శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో నిజాం కాలేజి నుండి కోఠికి ఊరేగింపు నిర్వహించారు.
- తెలంగాణ రక్షణలు కోరుతున్న విద్యార్థులు వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన కోఠి నుండి అబిడ్లకు ఊరేగింపు నిర్వహించారు.
- ఈ రెండు ఊరేగింపులు అబిడ్స్ చౌరస్తాలో ఎదురుపడ్డారు.
- అప్పుడు 1969 ఉద్యమ సమయంలో మొదటిసారి హైద్రాబాద్ నగరంలో 1969 జనవరి 18న లారీచార్జి జరిగింది.
- 1969 జనవరి 20న శంషాబాదు రైల్వేస్టేషన్ (ఉమదానగర్)పై విద్యార్థులు దాడి చేసిన సందర్భంలో నగరంలో తొలిసారి పోలీసులు కాల్పులు జరిపారు.
- 1969 జనవరి 24న సదాశివపేటలో విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు.

- ఈ ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరపగా 'శంకర్', 'కృష్ణ' అనే యువకులకు బుల్లెట్లు తగిలి గాంధీ హాస్పిటల్ లో చేరగా శంకర్ జనవరి 25న, కృష్ణ ఫిబ్రవరి 10న మరణించారు.

నోట్: 1969వ ఉద్యమంలో తొలి అమరుడు శంకర్.

**విద్యార్థి నాయకుల జిల్లా పర్యటనలు:**

- 1969 మార్చి మొదటి వారంలో హైద్రాబాద్ లోని రెడ్డి హాస్టల్ లో తెలంగాణ సదస్సు ఏర్పాటు చేయాలని 1969 జనవరి 27న మల్లికార్జున్ నేతృత్వంలో 'విద్యార్థి కార్యాచరణ సమితి' నిర్ణయించింది.
- ఈ సదస్సు విజయవంతం చేయుటకొరకు 35 మంది విద్యార్థి నాయకులు తెలంగాణ జిల్లాలలో పర్యటించడానికి వెళ్ళారు.
- అటువంటి సమయంలో 1969 జనవరి 28న నల్లగొండ పట్టణంలో ఉపసర్వేయర్ గా పనిచేస్తున్న 'రంగాచార్యులు' అనే  ఆంధ్ర ఉద్యోగిని గుర్తు తెలియనివారు పెట్రోల్ పోసి తగులబెట్టారు.
- దాంతో ఆంధ్రప్రాంతంలో జి.వో-36 కు వ్యతిరేకంగా కౌంటర్ ఉద్యమం ప్రారంభం అయ్యింది.

# రెడ్డి హాస్టల్ సదస్సు (1969 మార్చి 8,9 లలో)

- 35 మంది విద్యార్థి నాయకులు జిల్లా పర్యటనలు పూర్తి చేసుకొని హైద్రాబాద్ లో 1969 మార్చి _8,9వ న రెండు రోజులు రెడ్డి హాస్టల్ లో 'తెలంగాణ సదస్సు' నిర్వహించారు.
- ఈ సదస్సుకు అధ్యక్షత వహించినది – శ్రీమతి సదాలక్ష్మి.
- ఈ సదస్సులో ప్రారంభోపన్యాసం ప్రొ॥ రావాడ సత్యనారాయణ చేశాడు.
- ఈ సదస్సులో విద్యార్థి నాయకుడు శ్రీధర్ రెడ్డి **క్విట్ తెలంగాణ** అనే నూతన నినాదాన్ని లేవదిశారు.
- తెలంగాణ మ్యాప్ ను ఇ.వి. పద్మనాభం, ఆదిరాజు వెంకటేశ్వరరావు, మునిజమాలు 1969 మార్చి 7న లీడర్ పత్రికా కార్యాలయంలో రూపొందించారు.
- తెలంగాణ మ్యాపు రెడ్డి హాస్టల్ సదస్సులోనే శాసనసభ్యుడు అయిన టి.పురుషోత్తమరావు ఆవిష్కరించారు.
- ఉస్మానియా యూనివర్సిటీ స్వర్ణోత్సవాల సందర్భంగా 'తపాలబిళ్ళ' ఆవిష్కరణ కోసం రాష్ట్ర గవర్నర్ **ఖండుభాయిదేశాయి** రావడంతో విద్యార్థులు గవర్నర్ ను ఘెరావ్ చేశారు.
- 1969 మార్చి 17న విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాల ముందు **'ప్రజాస్వామ్య రక్షణ దినాన్ని'** జరుపుకొన్నాయి.
- 1969 మార్చి 28 న ముల్కీ నిబంధనలు చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

- సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమించి జామై ఉస్మానియా రైలు స్టేషన్‌కు నిప్పంటించారు.

రైల్వే స్టేషన్ మంటలలో పొరపాటున చిక్కుకొని మరణించిన ఇంజనీరింగ్ విద్యార్థులు

1. ప్రకాశ్ కుమార్ జైన్
2. పి.సర్వా రెడ్డి

## ( డి) ఉద్యమం- తెలంగాణ ప్రజా సమితి పాత్ర

- 1969 ఏప్రిల్ 11 న ప్రధానమంత్రి ఇందిరాగాంధి, లోక్ సభలో అష్టసూత్ర పథకంను ప్రకటించింది.
- ఇటువంటి సమయంలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంఘాల నియోజకవర్గానికి శాసనమండలి ఎన్నికల షెడ్యూల్ వచ్చింది.
- ఈ ఎన్నికలలో మేడ్చల్ పంచాయితీ సమితి అధ్యక్షుడు గా ఉన్న వెంకటరామిరెడ్డి తెలంగాణ ప్రజాసమితి తరపున నిలబడి విజయం సాధించాడు.

**మెడే ఊరేగింపు – 1969 మే 01:**

- తెలంగాణ ప్రజాసమితి మే డే (మే,01) నాడు 'డిమాండ్స్ డే' (కోరికల దినం) పాటించాలని పిలుపునిచ్చింది.
- మే 01 న రెండు ఊరేగింపులు నిర్వహించి గవర్నర్ కు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించింది.

1. చార్ మినార్ నుండి రాజ్ భవనకు
2. 2. సికింద్రాబాద్ నుండి రాజ్ భవను

- కాని పోలీస్ కమీషనర్ ఊరేగింపుకు అనుమతి చార్ మినార్ నుండి కాకుండా పబ్లిక్ గార్డెన్స్ నుండి ఇచ్చాడు.
- కాని నాయకులు చార్ మినార్ నుండి ఊరేగింపు చేయాలని నిర్ణయించారు.

**చార్మినార్ నుంచి ఊరేగింపు :**

చార్మినార్ నుండి ఊరేగింపుకు మొదట సారధ్యం వహించిన వారు-

1. మల్లిఖార్జున్
2. మదన్ మోహన్
3. కేశవరావ్ జాదవ్

- తరువాత కాలంలో కె.వి.రంగారెడ్డి నాయకత్వంలో ఊరేగింపు బయలుదేరింది.
- ఆ ఊరేగింపు సికింద్రాబాద్ నుండి బయలుదేరిన ఊరేగింపుతో పబ్లిక్ గార్డెన్ వద్ద కలుసుకొంది.

**సికింద్రాబాద్ నుంచి ఊరేగింపు**

- ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించినది.
- ఎస్.బి. గిరి
- నాగం కృష్ణ
- గౌతు లచ్చన్న
- రాజ్ భవన్ దగ్గర కూడా ఉద్యమకారులపై కాల్పులు జరగడం వలన సికింద్రాబాద్ 'సాయం కళాశాల' విద్యార్థి నాయకుడు అయిన 'ఉపేందరావు' మరణించాడు.

**పోలీస్ వ్యాన్‌పై బాంబుదాడి:**

- మే 01 వ తేదీన జరిగిన హింసాకాండకు వ్యతిరేకంగా మే 2 వ తేదీనాడు నగరంలో బంద్ నిర్వహించారు.
- దీనికి నిరసనగా హింసకు హింసతోనే సమాధానం చెప్పాలనే ఉద్దేశ్యంతో సికింద్రాబాద్ లో పోలీస్ వ్యాన్ పై బాంబు విసిరిన ఉద్యమకారులు : * నరేందర్ • కుమార్
- ఈ బాంబు దాడిలో మరణిచిన కానిస్టేబుల్ – 'ఫారుఖ్ అలీ'.

- 1969 ఏప్రిల్ లో చెన్నారెడ్డి గారు ప్రత్యేక తెలంగాణ ప్రకటనను ప్రకటిస్తూ ప్రత్యక్ష ఉద్యమంలోకి ప్రవేశించాడు.
- చెన్నారెడ్డి నాయకత్వంలో ఉద్యమం రెండోదశలోకి ప్రవేశించింది.
- ప్రత్యేక తెలంగాణ విషయంపై 15 రోజులలో ప్రజాభిప్రాయం సేకరిస్తే అందులో ఓడిపోతే ఉద్యమం విరమిస్తానని చెన్నారెడ్డి 1969 మే 18న ఇందిరాగాంధికి సవాల్ విసిరారు.
- తెలంగాణ ప్రజాసమితి జూన్ 2వ తేదీన బంద్ కు పిలుపునిచ్చింది.
- హైద్రాబాద్ నగరం మొత్తం బంద్ పాటించినా 'దుర్గావిలాస్' అనే ఆంధ్రహోటల్ మాత్రం తెరచి ఉంచారు.
- దాంతో ఆగ్రహించిన విద్యార్థి నాయకుడు 'ప్రేమ్ కిషోర్' హోటల్ లోనికి వెళ్ళగా అప్పటికే అక్కడికి వచ్చిన ఆంధ్రరౌడీలు కత్తులతో పొడిచి చంపారు.
- 1969 జూన్ 4 వ తేదీన హైద్రాబాద్ నగరంలో ప్రధాని ఇంధిరాగాంధి పర్యటించి తెలంగాణ ప్రజాసమితి నాయకులతో ఇతర ఉద్యమకారులతో చర్చించింది.

**అబిడ్స్ చౌరస్తా – సత్యాగ్రహం:**

- 1969 జూన్ 25 న అబిడ్స్ చౌరస్తాలో సత్యాగ్రహం చేయాలని నిర్ణయించారు. దీనికి పోలీసులు అనుమతించలేదు.
- అయినప్పటికీ అబిడ్స్ చౌరస్తాలో సత్యాగ్రహం చేశారు.
- దాంతో ప్రభుత్వం 16 మంది అగ్రనాయకులను అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించింది
- ఈ అగ్రనాయకుల అరెస్టుకు నిరసనగా లోకసభకు రాజీనామా చేస్తామని పేర్కొన్న పార్లమెంటరీయన్లు
- డాక్టర్. మెల్కోటే
- సంగం లక్ష్మీబాయమ్మ.
- దేశంలోనే పి.డి. చట్టం కింద అరెస్టు కాబడిన మొట్టమొదటి గెజిటెడ్ ఆఫీసర్ – **'డాక్టర్ గోపాల్ కిషన్'**.

**తెలంగాణ ఫ్లాగ్ డే – 1969 జూలై 12**

- '1969 జూలై 12' న తెలంగాణాలో ఫ్లాగ్ డే ను నిర్వహించారు.
- ఈ సందర్భంగా ఇసామియా బజార్ లో ప్రత్యేక తెలంగాణ పతకాన్ని ఆవిష్కరిస్తూ అరెస్ట్ కాబడిన పార్లమెంట్ సభ్యుడు – డాక్టర్ మేల్కొటే.
- అటువంటి సమయంలోనే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికలలో తెలంగాణ ప్రజాసమితి బలపరచిన లక్ష్మీనారాయణ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ విజయం కూడా తెలంగాణవాదుల్లో ఉత్సాహాన్ని నింపింది.

**కొత్తగూడెం కాల్పులు – 1969 ఆగస్టు 6**

- కొత్తగా హోం మినిస్టర్ పదవి చేపట్టిన జలగం వెంగళ్ రావు సభలో నిరసన వ్యక్తం చేసిన ప్రజలపై "ఆగస్టు 6' న కొత్తగూడెంలో పోలీసులు కాల్పులు జరిపారు.
- ఈ కాల్పులలో మరణించిన విద్యార్థులు : * రాంచందర్ * దస్తగీర్.

**ఉద్యమ విరమణ ప్రకటన**

- హైదరాబాద్ నగరానికి విడిదికి వచ్చిన రాష్ట్రపతి వి.వి.గిరి తో మర్రిచెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీలు తెలంగాణ ఉద్యమంపై చర్చించారు.
- ఈ చర్చ అనంతరం 1969 సెప్టెంబర్ 23న విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని 'తెలంగాణ ప్రజాసమితి' మరియు 'విద్యార్థుల కార్యచరణ సమితి' ప్రకటించింది
- ఈ ప్రకటనపై సంతకం చేసిన నాయకులు : మర్రి చెన్నారెడ్డి, మల్లిఖార్జున్

- ఈ సభలు మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతన 1970 జనవరి 10న సికింద్రాబాద్ లోని బాయ్స్ స్కాట్ కేంద్ర కార్యాలయం వద్ద ప్రారంభించబడ్డాయి
- ఈ సభకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు – నగరి కృష్ణ
- ఈ మహాసభలకు ప్రత్యేక ఆహ్వానితుడుగా బ్రిటన్ కి చెందిన లేబర్ పార్టీ ఎం.పి. గ్రే హాజరయ్యారు.
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రతిపత్తిపై రిఫరెండం జరగాలని ఈ సమావేశాల్లోనే మర్రి చెన్నారెడ్డిగారు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## ఇ) పోటీ తెలంగాణ ప్రజాసమితి పాత్ర

- 1969 మేలో చెన్నారెడ్డి 'తెలంగాణ ప్రజాసమితి' అధ్యక్షుడయ్యాడు.
- మర్రిచెన్నారెడ్డి అధ్యక్షతను వ్యతిరేకిస్తూ విద్యార్థులు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో 'పోటీ తెలంగాణ ప్రజాసమితి' ఏర్పరిచారు.
- ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తయినందుకు పోటీ తెలంగాణ ప్రజాసమితి వారు 1970 జనవరి 15న కేశవ మెమోరియల్ గ్రౌండ్లో బహిరంగ సభను నిర్వహించారు.
- ఈ సభకు పోటీ తెలంగాణ ప్రజాసమితి అధ్యక్షుడు ఎం.శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించాడు.